ప్రతిష్టాత్మకంగా "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలు

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలను నగర పాలక సంస్థ పరిధిలో ప్రతిష్టా త్మకంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పక్కాగా చేయాలని నగర కమిషనర్ అరుణ చెప్పారు. బుధవారం "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణపై వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

2

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 21 డిసెంబర్ 2023 8పేజీలు

పండుగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు : కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: ఈ నెల 26 నుండి 47 రోజుల పాటు జిల్లాలో 691 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పండుగ వాతవరణంలో నిర్వహించనున్నామని అందుకుతగ్గ ఏర్పాట్లు పూర్తియ్యాయని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వివరించారు.బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నిజిల్లాల కలెక్టర్లతో , ఎస్ పి లతో సచివాలయ స్థాయి వరకు తెలిసేలా సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి , అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి వివరిస్తూ జిల్లాలో "ఆడుదాం ఆంధ్ర" క్రీడలకు సంబంధించి 502 మైదానాల గుర్తింపు పూర్తిచేసి ప్రజాప్రతినిధులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా ఏర్పాట్లు చేసామని , మొదటి రోజున అన్ని

2లో

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి
తగిన బుద్ధిచెబుతాం: సిపిఐ

విశాలాంధ్ర - వి. కోట : అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 9వ రోజు వి. కోట తాసిల్దార్ కార్యాలయం ముందు జరుగు తున్న ధర్నా శిబిరానికి విచ్చేసి సంపూర్ణ మద్దతు పలికిన భారత

2లో

అంగన్వాడి సమ్మెను పరిష్కరిస్తారా
సమరానికి సిద్ధం కమ్మంటారా

వార్త 3వ పేజీలో

చేనేత కార్మికులను ప్రోత్సహించాలి

నేటి నుండి జనవరి 2 వరకు 14 రోజులు చేనేత వస్త్ర ప్రదర్శన

శిల్పారామంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన - 2023 ప్రారంభించిన : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : చేనేత కార్మికులను ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు అన్ని విధాలు గా వారికి సహకారం అందిస్తూ .. చేనేత కార్మికులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు.బుధవారం స్థానిక తిరుచానూరు శిల్పారా మంలో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన 2023 కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తూ వారిని ప్రోత్సహించాల్సిన అవస˘రం ఉందని తెలిపారు. వారి కష్టాలను గుర్తించి తోడ్పాటును అందించేలా వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రతి ఒక్కరు కొనుగోలు చేయాలని అన్నారు. చేనేత కార్మికులు తయారుచేసిన నాణ్యమైన అన్ని రకాల

2లో

16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

- 50 లక్షల విలువచేసే 40 ఎర్రచందనం దుంగలతో సహా నగదు, మినీ లారీ,రెండు కార్లుస్వాధీనం

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండలం అమావాస్య రెడ్డి కండ్రిగ గ్రామానికి సమీపంలో ఓ ప్రైవేటు లైసెన్సు గోడౌన్లో నిలువ ఉంచిన ఎర్రచందనం దుంగలను అపహరించిన స్మగ్లర్ ముఠాను మంగళవారం దాసుకుప్పం బస్ స్టాప్ వద్ద స్థానిక పోలీసు అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు.ఇందుకు సంబంధించి 16 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు 50 లక్షల రూపాయలు విలువచేసే 40 ఎర్రచందనం దుంగలుతో సహా 18,100 రూపాయలు నగదు, మినీ లారీ,రెండు కార్లు,14 మొబైల్ ఫోన్లు,సీసీ కెమెరాల డివిఆర్ బాక్స్, కత్తి, గుడ్డతో తయారుచేసిన గ్లౌజులు,20 అడుగుల

2లో

విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి - రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులను కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

తిరుపతిలో: కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేసి తక్షణమే ప్రత్యేక కరువు స్కాలర్షిప్ ద్వారా 15 వేల రూపాయలను ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి జిల్లా కరువు కాటకాలతో సతమతమవుతున్న ప్రాంతం అన్నారు జిల్లాలోని రైతులు కరువు కాటకాలతో ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రైతు కుటుంబం నుంచే చాలామంది విద్యార్థులు

2లో

చిత్తూరులో: రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, వల్లం రాజేంద్రప్రసాద్, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న కుక్ , కమాటీ, వాచ్ మెన్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని,ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 2000 రూపాయలు పెంచాలి. పెండింగ్లో ఉన్న కోటి 70 లక్షలు కాస్మోటిక్ చార్జీలు

2లో

అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతిలో : చదువుకుంటూ ఉన్నారని అన్నారు ఈ ప్రాంతంలోని ప్రజలు ఉపాధి లభించక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని వారితోపాటు వారి యొక్క పిల్లలను కూడా తీసుకొని వెళ్తున్నారని దానివల్ల పిల్లలకు చదువుకోవాలని ఉన్నప్పటికీ వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగాలేక చదువు మధ్యలోనే వదిలేసి బాల కార్మికులుగా చాలామంది విద్యార్థులు మారారని అన్నారు ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ హాస్టల్ నందు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ జిల్లాలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ఫీజులను రద్దుచేసి ప్రతి విద్యార్థికి ప్రత్యేక స్కాలర్షిప్ ద్వారా 15 వేల రూపాయలు ఇవ్వాలని ఈ ప్రాంతంలో సీజనల్ లేదా ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి పరిస్థితులను రూపుమాపేందుకు దోహత పడుతుందన్నారు.కరువు ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టే అంతవరకు ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్. యూనివర్సిటీ అద్యక్ష కార్యదర్శులు వేణు, సుందర్ నగర అధ్యక్షులు హరికృష్ణ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఓం రాజు, వినయ్ నగర నాయకులు శివాని,దేవా,యువ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు : తక్షణమే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న కుక్,అటెండర్, వాచ్మెన్ కామాటి ట్యూటర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ప్రభుత్వ వసతి గృహాలు ఏళ్ల తరబడినవి కావడం వల్ల కూలిపోవడానికి సిద్దంగా ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయాలి. అమ్మాయిల హాస్టల్స్ నందు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి సంవత్సరం లాగే ట్రంకు పెట్టలు, ప్లేట్లు, గ్లాసులు ,దుప్పట్లు పంపిణీ చేయాలి. విద్యార్థులకు మెడికల్ కిట్లు అందజేయాలి. ప్రభుత్వ పాటశాల లు,జూనియర్ ,డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి.జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలి. పెండింగ్ లో విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అమ్మఒడి పథకాన్ని కోతలు విదించకుండా కుటుంబం ఉన్న ప్రతి విద్యార్థికి అందజేస్తానని మాయ మాటలు చెప్పి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలు సత్వరమే అందజేయాలి. కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్న రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు జిల్లాలోని కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేసి, కరువు స్కాలర్ షిప్ లు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సత్వరమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను చేతన్య పరచి పెద్ద యెత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టి రాబోవు ఎన్నికలలో నీ గద్దె దింపడానికి మంగళం పాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, శ్రావణ్ కుమార్ , శశాంక్ ప్రశాంత్ రెడ్డి,గోవర్ధన్, హరికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి) వస్త్రాలు ఆరోగ్యకరమైనవి ఎలాంటి హానికర పదార్థాలు వాడరని తెలిపారు. అన్ని సీజన్లోనూ లో ప్రతి ఒక్కరు ధరించేలా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని రకాల వెరైటీలు చాలా తక్కువ రేటుతో ఇక్కడ ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు. చేనేత కార్మికులు సొంత మగ్గాలు ద్వారా తయారుచేసిన నాణ్యమైన మరియు వైవిధ్యమైన ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం కొరకు సుమారు 120 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఎగ్జిబిషన్ నందు ధర్మవరం, వెంకటగిరి, శ్రీకాళహస్తి, ఉప్పాడం, నారాయణవరం, మంగళగిరి, చీరాల, మాధవరం , హ్యాండి క్రాఫ్ట్, బెడ్ షీట్స్ వంటివి అందుబాటులో ఉంచడం జరిగిందని పండుగలు సందర్భంగా తిరుపతి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రాజారావు మాట్లాడుతూ.. రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన నేటి నుండి జనవరి 2 వరకు 14 రోజులు నిర్వహించనున్నారని దాదాపు అన్ని అన్ని జిల్లాల ఉత్పత్తి అయినటువంటి చేనేత రకాలు అందుబాటులో కలవని తెలిపారు. ఉత్పత్తి ధరలకే నేరుగా చేనేత కళాకారుల దగ్గర నుంచి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనను తిరుపతి పుర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఎ డి పిచ్చేశ్వర రావు, డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) ప్రదేశాల్లో 2 కె రన్ నిర్వహించనున్నామని వివరించారు. జిల్లాలో 13.5 లక్షలు మంది వీక్షించే విధంగా రిజిస్టర్ చేసుకున్నారని, క్రీడాకారులూ పాల్గొనడానికి రిజిస్టర్ అయ్యారని వివరించారు. జిల్లాలకు క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్స్ ,టి షర్ట్స్ , మెటీరియల్, మెడల్స్ వంటివి జిల్లాకు అందాయని వివరించారు. క్రీడల నిర్వహణకు పి ఐ టి , పిడి లు ,స్పోర్ట్స్ సిబ్బంది 635 మందిని నియమించామని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడానికి టీమ్స్ ఏర్పాటు సిద్దంచేసామని సాంప్రదాయ క్రీడల ఆటవిడుపు ప్రారంభంమే లక్ష్యంగా ఉన్నామని ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సమీక్షలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్, డి ఎల్ డి ఓ లు సుశీలా దేవి, ఆది శేషా రెడ్డి , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తగిన బుద్ధిచెబుతాం: సిపిఐ

(మొదటి పేజీ తరువాయి)కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి , ఎస్ నాగరాజు , పలమనేర్ నియోజకవర్గ ఏఐటీయుసి నాయకులు సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు ఓబుల్ రాజులు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సామ రస్య పూర్వకంగా చర్చించి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయకపోగా అధికార పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకులతో బెదిరించడం ప్రభుత్వానికి తగదన్నారు.

కరువు బాధిత ప్రాంత విద్యార్థులకు

అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి

ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఎఐఎస్ఎఫ్ నిరసన

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి :కరువు బాధిత ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజు లను రద్దు చేయాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ బాధిత ప్రాంతాల విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమామంలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం ముందు జఋఘణ ధర్నా కార్యక్రమంను ఉద్దేశించి నియోజకవర్గ కార్యదర్శి సంగనపల్లి సురేష్ మాట్లాడుతూ కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేసి తక్షణమే ప్రత్యేక కరువు స్కాలర్షిప్ ద్వారా 15 వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యకు పెద్దపీతం వేస్తామని ప్రగడ్బాలు పలికి విద్య దీవన, వసతి దీవెన ,అమ్మ ఒడి, వంటి పథకాల పేర్లతో ఎంతో మంది విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందజేయకుండా చేసి విద్యకు దూరం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని పని తీరు మార్చుకోవాలన్నారు. చదువును మధ్యలోనే వదిలేసి బాల కార్మికులుగా చాలామంది విద్యార్థులు మారుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు కూడా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్టల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అదేవిధంగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులను కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ జిల్లాలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ఫీజులను రద్దుచేసి ప్రతి విద్యార్థికి ప్రత్యేక కరువు స్కాలర్షిప్ ద్వారా 15000 రూపాయల ఇవ్వాలని, ఈ ప్రాంతంలో సీజనల్ లేదా ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి పరిస్థితులను రూపుమాపేందుకు దోహదపడుతుందన్నారు. కరువు ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టే అంతవరకు ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏరియా అధ్యక్షులు చందు, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్, ఠాగూర్, చెంచయ్య, సంజయ్, చందు, యశ్వంత్, హేమంత్, ఇర్ఫాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)నూలుతాడు,స్టార్లెక్ పెయింటింగ్ డబ్బా తదితర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.బుధవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సిఐ శివకుమార్ రెడ్డి పర్యవేక్షణలో పుత్తూరు డి.ఎస్.పి శ్రీనివాస రావు అధ్యక్షతన,స్థానిక ఫారెస్ట్ రేంజర్ జయ ప్రసాదరావు సమక్షంలో మీడియా ముందు ఎర్రచందనం దొంగలను,స్వాధీనం చేసుకున్న వాహనాలను,వస్తువులను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్తమారి కుప్పం పంచాయతీ అమావాస్ రెడ్డి కండ్రిగ సమీపంలో తమిళనాడు రామచంద్రన్ కి చెందిన మామిడి తోటలో ఎర్రచందనం నిల్వకు సంబంధించి లైసెన్సుడు గూడౌన్ ఉందన్నారు. ఈ నేపథంలో డిసెంబర్ 17వ తేదీ రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు మామిడి తోటలోకి ప్రవేశించి కాపలా దారులుగా ఉన్న అరకయ్య,ఆనందయ్య, చెల్లమ్మ తదితరులను కత్తితో చంపుతానని బెదిరించి వారిని తాళ్లతో బంధించి ఎర్రచందనం గూడౌన్లోకి ప్రవేశించి 50 లక్షల రూపాయలు విలువచేసే రెండున్నర టన్నుల 45ఎర్రచందనం దుంగలు మినీ లారీలో తరలించుకుని వెళ్ళినట్టు మామిడి తోట యజమాని రామచంద్రన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.దీనిపై తిరుపతి ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సిఐ శివకుమార్ రెడ్డి పర్యవేక్షణలో సత్యవేడు,వరదయ్యపాలెం ఎస్ఐలు శ్రీకాంత్ రెడ్డి,నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 19వ తేదీన దాసుకుప్పం బస్ స్టాప్ వద్ద వాహనాల తనిఖీలలో ఎర్రచందనం దొంగలు పట్టు పడ్డట్టు ఆయన పేర్కొన్నారు.ఈ కేసులో 16 మంది నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు.ఇందులో చెన్నై నేర విభాగంలో పనిచేస్తున్న చెన్నై థౌసండ్ లైట్స్కు చెందిన చంద్రశేఖర్(40), అలాగే తిరుచిరాపల్లి జిల్లా కేకే నగర్ కు చెందిన తిరుచ్చి డిఆర్ఎం ఆఫీసు సంబంధించి సూపర్డెంట్ నాగరాజన్(57) ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.మిగిలిన వారు తమిళనాడు నెల్వేలికు చెందిన శాంత కుమార్(48),తిరునల్వేలి జిల్లా కదిరేసన్(29), క్రిష్ణగిరి జిల్లా సుండే కుప్పం చెందిన శేఖర్(44), చిన్నారసు(30), తిరునల్వేలి జిల్లా సురేష్(32), సేలం జిల్లా అత్తూరు తాలూకా చెందిన సెల్వం(42),సెల్వరాజ్(36),కళ్లకురీర్చి జిల్లా శివ(31) సేలం జిల్లా చంద్రన్(38) సత్య రాజ్(26) అన్నాదొరై(33) రాజేంద్రన్(35) చిన్న తంబి(52) చెన్నై తిరువత్తూరుకు చెందిన జువనైల్ తదితరులు ఉన్నట్టు ఆయన వివరించారు.అయితే ఈ కేసు కు సంబంధించి పరార్లో ఉన్న చెన్నైకి చెందిన వెంకటాచలం,నెల్వేలి చెందిన మురుగేషన్, సేలం జిల్లాకు చెందిన మూర్తి తదితర ముగ్గురు నిందితులను కూడా అతి త్వరలో పట్టుకుంటామన్నారు.కాగా ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు జరిపి నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,వరదయ్యపాలెం ఎస్సై,నాగార్జున రెడ్డి లను ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగలాపురం ఎస్ఐ ఓబయ్య,స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు చేపట్టిన సి.ఈ. ఓ.

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంను జిల్లా పరిషత్ సి.ఈ ఓ.ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డుల ను ,రిజిస్టర్ ల ను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాల యంసమావేశ మందిరంను సందర్శించి తనిఖీ చేశారు. సమావేశమందిరం లో తన దృష్టి కి వచ్చిన చిన్నపాటి మరమ్మతులు ను గమనించి సత్వరమే పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల అభివృద్ధి అధికారి నాగ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా “ఆడుదాం ఆంధ్ర” క్రీడోత్సవాలు

(మొదటీ పేజీ తరువాయి)కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల నిర్వహణను సంబంధించి వార్డు స్థాయిలో ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. వార్డుస్థాయిలో జట్లకు సరిపో యేలా క్రీడాకారుల ఎంపిక పూర్తి చేయాలని, ఎంపిక చేసిన క్రీడా మైదానాల్లో క్రీడల నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాల న్నారు. మైదానాల్లో ఏర్పాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షి స్తూ.ఎక్కడా లోపాలు లేకుండా చూడాలన్నారు. క్రీడల నిర్వాహణకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

9వ రోజుకు అంగన్వాడీల దీక్షలు

విశాలాంధ్ర – గూడూరు : అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె బుధ వారం 9వ రోజుకు చేరుకున్నాయి. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు సమ్మె కొనసాగించారు. యూనియన్ నాయకురాలు హెబ్సిబా మాట్లాడుతూ అంగన్వాడీ కార్య కర్తల సమస్యలను పరిష్కరించాలని గత తొమ్మిది రోజులుగా నమ్మె చేస్తున్నామని, చిన్న పిల్లలను తీసుకువచ్చి తలిదండ్రులు స్వచ్ఛం దంగా మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సచివాలయ సిబ్బందితో అంగ న్వాడి పాఠశాలలను కొనసాగి స్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో అంగన్వాడీ వర్కర్లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

-కమిషనరు రమేష్ బాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు కోరుకున్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలోని ఎం. ఎం. వాడ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఇ.లోకేష్ అనే సాఫ్టేవేర్ ఇంజనీరు విద్యార్థులకు ఆట వస్తువులు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు బాల్యం నుంచి ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ఇక విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా నేర్చుకుంటే ఆరోగ్యవంతంగా...ధృడంగా ఉంటారన్నారు. విద్యార్థులకు ఆట వస్తువులు అందించిన ఇ. లోకేష్ ను కమిషనరు రమేష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.రవికాంత్, స్థానికులు ఇ. చంటి, పి. కిరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమ్మెను పరిష్కరిస్తారా

- సమరానికి సిద్ధం కమ్మంటారా
- తేల్చుకోమంటున్న అంగన్వాడి యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-తిరుపతి: అంగన్వాడి కార్మికుల సమ్మె 9వ రోజుకు చేరుకుంది చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ కార్మికులు ప్రభుత్వ బాలికల పాఠశాల ముందుకు సమ్మె శిబిరాన్ని మార్చడం జరిగింది. గత ఎనిమిది రోజులుగా ఐసిడిఎస్ ఆఫీసు ముందు ఆందోళన చేసిన అంగ న్వాడీ కార్యకర్తలు రోడ్డు పక్కకు ఈసమ్మె శిబిరాన్ని మార్చడం జరిగింది ప్రజలకు తెలియజెప్పడం కోసం సమ్మె ఎందుకు చేస్తున్నామో ప్రజలకు వివరించడం కోసం కరపత్రాలు ద్వారా పోస్టర్ల ద్వారా ఉపన్యాసాల ద్వారా ఈ సమ్మెను ప్రజల దృష్టికి తీసుకెళ్లడం లో భాగంగా ఈ మార్పు చేసినట్లు నాయకులు తెలిపారుఈ సందర్భంగా ఏఐట యుసి అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు నాగరాజమ్మ ఐఎఫ్టియు అంగన్వాడీ యూనియన్ నాయకు రాలు ప్రియదర్శిని సిఐటియు అంగన్వాడీ యూని యన్ నాయకురాలు వాణిశ్రీలు మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల సమ్మె 9వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం పరిష్కారం దశగా చర్యలు తీసుకోవడం లేదని తేల్చుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్ష మూడు వేలమంది అంగ న్వాడీ కార్యకర్తలు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి సమరానికి సిద్ధమవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని స్థానిక శాసనసభ్యులు మంత్రులు జగన్మోహన్ రెడ్డికి చెప్పి సమ్మె పరిష్కారం దశగా చూడాలని లేనిపక్షంలో అంగన్వాడీ కార్మికుల సమర శంఖం పూరించాల్సిన పరిస్థితి వస్తుంది అని వారు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ నాయకులు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత నాయకులు రాజేశ్వరి సావిత్రి బయమ్మ సుభాషిని బంగారమ్మ గౌసియా చంద్రకళ చిట్టి మరియు అన్ని యూనియన్ల అంగన్వాడీ కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

"వైఎస్ఆర్ మెగా జాబ్ మేళా"కు విశేష ఆదరణ

విశాలాంధ్ర - చంద్రగిరి: తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ మెగా జాబ్ మేళాకు విశేష ఆదరణ లభించింది. బుధవారం ఉదయం 7 గంటలకే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మైదానం చేరుకున్నారు. ఏర్పాట్లను అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి పర్యవేక్షించారు. జాబ్ మేళాకు విచ్చేసిన యువతీ, యువకులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసారు. ఉదయం 8 గంటలకే జాబ్ మేళా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంబించారు. ముందుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత తాము ఎంచు కున్న సంస్థ ప్రతినిధుల వద్ద విద్యార్హత పత్రాలతో ఇంటర్వ్యూ కు హాజరయ్యారు. ఇంటర్వ్యూలు పూర్తి చేసుకున్న యువతకు అప్పటికప్పుడే ఉద్యోగ నియా మక పత్రాలును చెవిరెడ్డి మోహిత్ రెడ్డిఅందజేసారు. ఉదయం 11 గంటలకే 5 వేల మందికి పైగా నిరుద్యోగ యువత తరలివచ్చారు.ఈ జాబ్ మేళా ద్వారా సామాన్యులైన నిరుద్యోగ యువత కుటుంబాలు ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు దోహదం చేస్తాయని మోహిత్ రెడ్డి అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఈ "వైఎస్సార్ మెగా జాబ్ మేళా" నిర్వహిణించడం జరిగిందన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులై నిరుద్యోగ యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.. అంతకన్నా తక్కువ విద్యార్హత ఉన్న యువతకు కూడా అవకాశాలు కల్పించేందుకు వైఎస్సార్ మెగా జాబ్ మేళా ఉపయుక్తంగా ఉంటుందని ఒక్క కంపెనీతోనే కాకుండా అన్ని కంపెనీలలో కూడా అదృష్టాన్ని పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. మల్టీ నేషనల్ కంపెనీ ప్రతినిధులను మెమెంటో ఇచ్చి ఘనంగా మోహిత్ రెడ్డి సత్కరించారు. నియామక పత్రాలు అందుకున్న నిరుద్యోగ యువత సంతోషం వ్యక్తం చేశారు. కార్బన్, ఎవర్ గ్రీన్ సెక్యూరిటీ సర్వీసెస్, శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ, అపోలో ఫార్మసీ, వెక్షిత్ టెక్నాలజీ, ఎస్బీఐ పేమెంట్స్, డిమార్ట్, అమర రాజ, నవ భారత ఫెర్టిలైజర్, టెలీ ఫర్ఫార్మన్స్, పేటీఎం, ఎలక్ట్రోస్టీల్, మల్లాడి డ్రగ్స్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, వీల్స్ ఇండియా, శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్, తిరుమల ఆటో మోటివ్స్, ముత్తూట్ గ్రూప్, శ్రీరామ్ చిట్స్, కున్ ఎరోస్పేస్, డైకిన్ ఎయిర్ కండీషనింగ్, బ్లూ స్టార్, ఆసియన్ ఆటో పార్ట్స్, టీవీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్వీ డిఫెన్స్ అకాడమీ తదితర సంస్థలు జాబ్ మేళాలో ఇంటర్వ్యూ లు నిర్వహించాయి.

మధ్యాహ్నం కూడా భోజన విందు ఏర్పాటు చేశారు. జాబ్ మేళాలో రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేశారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యులు హర్షిత్ రెడ్డి, రఘునాథ రెడ్డి, చైతన్ రెడ్డి తదితరులు రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో విచ్చేసిన 6 మండలాలకు చెందిన నిరుద్యోగ యువత జాబ్ మేళా నిర్వహణ పట్ల ప్రశంసల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం చేసి బహుమతులు పొందండి

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలో ఉన్న ఆర్టీసీ డిపోలో జిల్లా ఉన్నత స్థాయి ఆఫీస్ అధికారుల ఆదేశాల మేరకు డిపో మేనేజర్ సుధాకర్ అయ్యా ప్రయాణికులను ఆకర్షించే విధంగా గిఫ్ట్ స్కీం ప్రవేశ పెట్టడం జరిగింది అందులో భాగంగా పుంగనూరు నుండి రాయచోటి మీదుగా కలికిరి మేట మంద మీదుగా ములభాగుల్ మీదుగా దొడ్డిపల్లి తిరుపతి మీదుగా ప్రయాణించే పల్లె వెలుగు బస్సులలో ఈ బంపర్ డ్రా ను ప్రవేశపెట్టడం జరిగింది ఈ బస్సుల్లో ప్రయాణం చేసిన బంపర్ డ్రా లో పాల్గొన్న ప్రయాణికుల్లో ఒక రూటుకి ఇద్దరిని చొప్పున ఎంపిక చేయడం జరిగింది అందులో ఎంపికైన సోమశేఖర్ శివ శంకర్ రెడ్డి నిరంజన్ ఆచారి వెంకటరమణ పి లక్ష్మి ప్రయాణికులకు ఆర్టీసీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నూకల జయరాం రెడ్డి బహుమతులను బుధవారం రోజున ప్రధానం చేశారు ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులు ఆఫీసులో ప్రయాణించి వారి వారి గమ్యస్థానాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయగలరని అదేవిధంగా ఆర్టీసీ వారు ప్రవేశపెట్టిన బంపర్ డ్రా లో పాల్గొని బహుమతులు పొందగలరని కోరినారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ - సేల్స్ రెప్రజెంటేటివ్స్ దేశవ్యాప్త సమ్మె

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ మెడికల్ - సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తిరుపతి మున్సిపల్ కార్యాల యం నందు ఒక్కరోజు సమ్మె చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము, అదేవిధంగా యాజ మాన్యాలు డిజిటలైజేషన్ తీసుకొని వచ్చి కార్మికుల మీద విపరీతమైన పనిభారాలను మోపుతున్నాయి, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అదేవిధంగా యాజమాన్యాలు దాడులు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోయాయి దీనివల్ల సేల్స్ రిప్రెంటేటివ్ తట్టుకోలేక కార్మికులు చాలా మంది మరణిస్తున్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు యాజమాన్యాలు కార్మి కుల పై దాడులను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 20వతేదీ ఒకరోజు దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కందారపు మురళి మరియు యూనియన్ కార్యదర్శి రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్, మరియు యూనియన్ నాయకులు కిరణ్ , శ్రీనివాస్ నాగరాజు, రాజగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గంది కోట నాగవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ యువగలం పాదయాత్ర విజయవంతం పై సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు:-తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేపట్టిన యువగలం విజయవంతంగా పూర్తి కావడంతో రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయ కులు కార్యకర్తలు గోకుల్ సర్కిల్ నందు బాణ సంచులు పేలుచుతూ భారీ కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకోపడం జరిగింది ఈ సందర్భంగా సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యువతకు భరోసా ఇచ్చే విధంగా యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర నేటితో ముగింపు కావడంతో విజయవంతంగా కొనసాగడంతో ఈ సంబ రాలు జరుపుకోవడం జరిగిందన్నారు నారా లోకేష్ పాదయాత్రలో అన్ని వర్గాలకు చెందిన వారిని ఆకట్టుకుని పేద బడుగు బలహీన వర్గాలకు అడుగడుగున భరోసా ఇస్తూ మరి ముఖ్యంగా యువతకు నేనున్నానంటూ మనోధైర్యాన్ని కల్పించి అవ్వ తాతలకు నేనున్నానంటూ ముందుకు సాగడం జరిగిందని రాష్ట్రవ్యా ప్తంగా జరిగిన పాదయాత్రలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకడం జరిగిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చెప్పిన హామీలన్నిటిని నెరవేర్చి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడం జరుగుతుం దన్నారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాదయాత్రకు సహకరించిన రాష్ట్ర ప్రజలకు అధికారులకు టిడిపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో రామయ్య మోహన్ రెడ్డి కేశవరెడ్డి నూరుల్లా షామీర్ వరదరాజులు పెద్ద మోహన్నాయుడుతదితరటిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు:-మండలంలోని బండపల్లి పంచాయతీ పరిధిలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో నారాయణ బుధవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి పాల్గొని పంచాయతీ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సీఈవో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొని వచ్చి ఇంటింటా వైద్యం అందించడం జరిగిందని అదే రీతిలో పేద బడుగు బలహీన వర్గాల వైద్య సేవల నిమిత్తం ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల వరకు ప్రభుత్వమే భరించి వైద్య సేవలు నిర్వహించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో వినూత్న ఆందోళన

విశాలాంధ్ర- సత్యవేడు: తమ సమస్యల సాధన కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఉధృతంగా మారుతుంది.అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె బుధవారంతో తొమ్మిదవ రోజు చేరుకుంది.ఇందులో భాగంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు వినూత్నంగా ఆందోళన చేశారు.ఆందోళనలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ కార్యాల యం వద్ద వంటావార్పు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.గత ఎనిమిది రోజులుగా ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలన్నారు.సర్వీసులో ఉండి చనిపోయిన కార్యకర్త కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు.పెండింగ్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల అద్దె, 2017 టి ఏ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి కన్నా అధికంగా ఇక్కడ అంగన్వాడి కార్యకర్తలకు వేతనాలు పెంచాలన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తత్ భిన్నంగా ప్రస్తుతం వ్యవహరించడం సరికాదన్నారు.ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించా లన్నారు.సమస్యలు పరిష్కారమయ్యే వరకు అంగనవాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఆగేది లేదన్నారు.అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బందితో తెరవాలని చూస్తే ప్రతిఘటన తప్పదు అన్నారు.తదనంతరం సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల నాయకులు నిర్మల,శాంతి, ఇందిర,రుహ్సీ, సుభాషిని, భువన, కాంతమ్మ,భారతి ,అబిద,గౌరీ,దివ్య,మంజుల,అనుష,రజిని, చందామరై,అనిల యువజన నాయకుడు మురళి,మనీఆచారి పాల్గొన్నారు.

మదర్ థెరిసాలో ఘనంగా జాతీయ కాలుష్య దినోత్సవం

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ కాలుష్య దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర విశ్వావిద్యాల ఆచార్యులు మురళీ విద్యార్థులకు కాలుష్యం పై అవగాహన కల్పించారు.ప్రస్తుతం ప్రపంచంలో వాయుకాలుష్యం అధికం కావడం జరిగిందని దీన్ని నివారించడానికి ప్రభుత్వం తో పాటు ప్రతి వ్యక్తి కాలుష్యం కాపాడటానికి శ్రద్ధ తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సమాజం కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ సునీల్, అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి, లక్ష్మీకాంత

మహిళా రైతు సంఘాలు ఏర్పాటు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో బుధవారం మహిళా రైతు సంఘాలు ఏర్పాటు చేశారు. తొట్టంబేడు మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం గురుమూర్తి ఆధ్వర్యంలో ఈ సంఘాలు ఎన్నుకున్నారు. మహిళా సంఘాల్లా ప్రతి నెల పొదుపు, సమావేశాలు, పుస్తక నిర్వహణ వీరు చేయాలి. వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలకు ఆర్థిక పరమైన చిన్నచిన్న అవసరాలు తీర్చుకొనుటకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలచే రైతు సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒకే రకమైన పంటలు పండించే వారిని... ఒకే రకమైన కూరగాయలు పండించే వారిని... పాడి పశువులు పెంపకం దారులను గుర్తించి ఎఫ్ పి జి సంఘాలుగా ఏర్పాటు చేశారు. ఈ సంఘాలన్నీ కలిసి మండల స్థాయిలో తొట్టంబేడు మండల వ్యవసాయ, అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం లిమిటెడ్ గా ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయ రాయితీలను పొందే దిశగా మహిళా రైతు సంఘాలు అడుగులు వేయనున్నాయి. ఈ కార్యక్రమంలో ఐదు మంది ఆఫీస్ బేరర్స్ ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఆమని, ఉపాధ్యక్షురాలిగా సుస్మిత , కార్యదర్శిగా భారతి, ఉప కార్యదర్శిగా వీరమ్మ, కోశాధికారిగా అరుణ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గురుమూర్తి, సీసీలు , దుర్గ, రేవతి పురుషోత్తం, వెంకటేశ్వర్లు, మంగయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి అమరావతి, అకౌంటెంట్ సరిత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్ వద్ద అంగన్వాడి వర్కర్స్ మానవహారం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పట్టణంలోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఈరోజు 9వ రోజుగా పుత్తూరు తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం నుంచి అంబే ద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేసి సర్కిల్లో సిఐటి ఆధ్వర్యంలో మానవహారం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల పైన ఆర్పీలు స్కూల్ నడిపించాలని లేకపోతే మీ అంత చూస్తామని హెచ్చరికలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు మీ బెదిరింపులకు అంగన్వాడి వర్కర్లు సిఐటియు సంఘంభయపడరని అన్నారు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అంగన్వాడి వర్కులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న డి ఎ డి ఎ బిల్లు వెంటనే ఇవ్వాలని మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రాడ్యుయేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముని కుమారి విజయ్ కుమారి హైమావతి ధనమ్మ రాధా పద్మజా లక్ష్మి, అన్నపూర్ణ, గంగులమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: అంగన్వాడి కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళనలు విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు. మండల కేంద్రంలో బుధవారం అంగన్వాడి కార్యకర్తలు వినూత్నమైన భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు వద్దకు వెళ్లి బిక్షాటన చేశారు అనంతరం బజారు వీధిలో దుకాణాల వద్ద బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పట్టిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఎనిమిదవ రోజు నిరసనలో భాగంగా బిక్షాటన చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ ఆందోళనలు అడ్డుకుంటే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. పెరిగిన ధరలతో చాలీచాలని జీతాలతో అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. అదేవిధంగా సీఎం జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు జి భారతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శోభ, మండల అధ్యక్షులు ప్రమీలమ్మ, కృష్ణవేణి ,జ్యోతి, చెంచులక్ష్మి , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువ కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని కల్లుపల్లి, కలగటూరు సచివాలయం నందు సుమారు రూ.36లక్షల వ్యయంతో “జగనన్న పాలవెల్లువ” కేంద్రాలను ఎమ్మెల్యే వెంకీటే గౌడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జగనన్న పాల వెల్లువ’తో పాడి రైతుల్లో వెల్లివిరిసిన దరహాసం.. పాడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ జగనన్న పాల వెల్లువ పథకం కింద అమూల్‌తో ఒప్పందం వల్ల లీటర్ పాలకు ?20 వరకు అదనంగా ఆదాయం. మధ్య దళారీలు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ చేస్తున్నారని తెలిపాను..కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడలకు సన్నద్ధం కావాలి :ఎంపీడీవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- మండలంలో నిర్వహించే ఆడుదాం ఆంధ్రకు ఇది మన అందరి ఆట కార్యక్రమాన్ని కి సన్నద్ధం కావాలని ఎంపీడీవో సాయి లహరి పేర్కొన్నారు. మండలంలోని పార్లపల్లి సచివాలయం లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించారు, సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కీలకపాత్ర పోషించాలన్నారు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి “ఆడుదాం ఆంధ్రా” పేరుతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న కార్యక్రమం సన్నద్ధం కావాలన్నారు,ఆడుదాం ఆంధ్రా ఇది మన అందరి ఆట.. క్రీడలలో తీర్చిదిద్దేందుకు యువత వెన్నంటే ఉంటుందని కోరుకుంటున్నామన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో ఈ ఐదు క్రీడలు గ్రామ, మండల, స్థాయిలో ఈ క్రీడా సంబరాలు కొనసాగుతాయన్నారు. ముఖ్యంగా మహిళలు యువతలు యువతలోని ప్రతిభను వెలికితీసి, వారికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చేందుకు ఈ క్రీడలు దోహదపడతాయన్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, గ్రామస్థాయిలో చురుగ్గా పనిచేయాలన్నారు.

తొమ్మిదో రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్టీయూ అనుబంధ సం ఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. వీరికి సంఘీభావం తెలియజేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ... తమ డిమాండ్ల సాధన కోసం తొమ్మిదిరోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలంటే జగన్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్నిబట్టే తెలుస్తోందన్నారు. ఎన్నికల ముందు జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అధికారం చేపట్టాక గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. నేడు హామీలను అమలు చేయమంటే అంగన్వాడీ కేంద్రాలను పగలగొట్టించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం పగులగొడుతోంది అంగన్వాడీ కేంద్రాలను కాదని... అంగన్వాడీల గుండెలనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం దిగిరాకుంటే సమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, సక్కుభాయమ్మ, స్వర్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ గిఫ్ట్ స్కీము విజేతలు ముగ్గురికి బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర- సత్యవేడు::సత్యవేడు ఆర్టీసీ డిపో కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ గిఫ్ట్ స్కీం పథకంలో నవంబర్ నెల కు సంబంధించి ముగ్గురు విజేతలకు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ బహుమతులను ప్రధానం చేశారు.బుధవారం సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ గిఫ్ట్ స్కీములో మొదటి విజేత శ్రీకాళహస్తికి చెందిన జి సురేఖ,రెండవ విజేత శ్రీనివాసులు,మూడవ విజేత వరదయ్యపాలెం చెందిన తేజస్కు డిపో మేనేజర్ వెంకటరమణ బహుమతులను అందించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ సత్యవేడు టు శ్రీకాళహస్తి మార్గంలో వెళ్తున్న సత్యవేడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో ఆర్టీసీ గిఫ్ట్ స్కీమును ప్రవేశపెట్టామన్నారు.ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు వారు తీసుకున్న టికెట్లు వెనుక పేరు,ఫోన్ నెంబరు రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ వేయాలన్నారు. ప్రతి నెల మొదటి వారంలో బాక్స్ లోనే టికెట్లను తీసి లక్కీ డిప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేస్తామన్నారు.ఎంపికైన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి ఎన్ వర్మ, అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు,బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్నటువంటి ఉద్యోగులు,అంగన్వాడీ కార్యకర్తలు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ ముందర చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలుపుతున్న ఎస్ టీ యు నాయకులు ధనుంజయ నాయుడు, రేణుకా దేవి, మునికృష్ణ నాయుడు,జగన్నాథం,మురళీకృష్ణ,రమేష్ నాయక్, మనోహర్, హరి ప్రసాద్ రెడ్డి, దొరసామయ్య, లక్ష్మీపతి, రఘు,వెంకటేష్ ,వాసు,దేవరాజునాయుడు,జగదీష్,అనిల్‌పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆందోళన

విశాలాంధ్ర - చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఎస్ ఎస్ ఏ పార్ట్ టైం సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జీతాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు జీతాలు చెల్లించాలని, పార్ట్ టైం కాంటాక్ట్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, ఈపీఎఫ్ ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు ఎస్టియు నేత గంట మోహన్ మద్దతు తెలిపారు. అనంతరం ఎస్ ఎస్ ఏ అధికారి వెంకట నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజే శారు.ఆందోళనలో పలువులుఎస్ఎస్సిఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గురువారం 8వ తరగతి విద్యార్థులు ట్యాబ్ లు పంపిణీ చేయనున్నట్లు మండల విద్యాశాఖాధికారులు భువనేశ్వరి, అంబటి బాలయ్య తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి మండలం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఈ ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని వారు పేర్కొన్నారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్ ఎంటీలు, పీటీఐలు, సమగ్ర శిక్ష సిబ్బంది ఉదయం 8గంటలకు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయడానికి సహకరించగలరని వారు కోరారు.

జగనన్న ఆరోగ్యశ్రీ పై అవగాహన

-జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన తప్పనిసరని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలో గోపిశెట్టిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూ.5లక్షలు వర్తింప చేశారని, పేదలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు రూ.25 లక్షలకు పెంచారన్నారు. ఈ విషయాన్ని సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందే వారికి రోజుకి రూ.225 చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే రక్తహీనత ఉన్న బాలింతలు, గర్భవత్తులను విధిగా గుర్తించి వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవహాగన కల్పించి రక్తహీనత లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ హేమశ్రీ, సీహెచ్ఐవా రాజేశ్వరీ. వైద్యసిబ్బంది పలువురు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం నందు బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ పురోహితులు ఆశీర్వచనం చేసి,తీర్థ ప్రసాదాలను పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంటమున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, మాజీ ఏఎంసి చైర్మన్ ప్రహ్లాద, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్,గిరి రాజారెడ్డి,ముజ్జు, శ్రీనివాసులు, వినాయక,తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు,హెల్పర్ల వేతనాలు పెంచాలని 9వ రోజు బుధవారం సమ్మె చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సిఐటియు, ఏఐటియుసి మమత, రాధమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో మొండిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. న్యాయమైన కోరికలు మాత్రమే కోరుతున్నామని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పురవీధులలో భిక్షాటన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాణి నాగమ్మ యువరాణి కార్వేటినగరం,వెదురుకుప్పం, శ్రీ రంగరాజపురంమండలం నుండి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

చియ్యవరంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చియ్యవరంలో బుధవారం కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివకుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. చియ్య వరంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నందున జ్వరాలు వ్యాప్తి చెందాయని ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ తెలిపారు. వైద్య శిబిరంలో జ్వరపీడితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. వాతావరణంలో మార్పులు ఏర్పడినందున ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. జ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గౌరి, అమ్మణ్ణమ్మ, రోజా, వాణి, పద్మ, చెంచులక్ష్మి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థికి అండగా నిలవండి

-వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జన సేన- టీడీపీ అభ్యర్థికి ప్రజలు అండగా నిలవా లని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. 'జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె శ్రీకాళహస్తి మండలం కలవగుంట పంచాయతీ లోని కలవగుంట, కోట, గుండ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వినుత ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన-టీడీపీ ఉమ్మడి మినీ మేనిఫెస్టోను గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ గురించి తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన- టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు , నాయకులు తోట గణేష్, రవి కుమార్ రెడ్డి ,శారద, పేట చంద్ర శేఖర్, చిరంజీవి, సురేష్, మునయ్య, గురవయ్య , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం తప్పదు: సిపిఐ, ఏఐటియుసి

చిత్తూరులో అంగన్వాడి వర్కర్ల బిక్షాటన

విశాలాంధ్ర -చిత్తూరు: అంగన్వాడి కార్యకర్తలతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం కావడం ఖాయమని సిపిఐ ఏఐటియుసి నేతలు హెచ్చరించారు.అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తొమ్మిది రోజులుగా చిత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు సిపిఐ ఏ ఐ టి యు సి నేతలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా చిత్తూరు నగర కార్యదర్శి వి.సి గోపీనాథ్ , కే.మనీ ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర , వర్కింగ్ ప్రెసిడెంట్ కే రమాదేవి లు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వకంగా చర్చించి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయకపోగా అధికార పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకులతో బెదిరించడం ప్రభుత్వానికి తగదన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తన పాదయాత్రలో నేను అధికారంలోకి వస్తే అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయమైన సమస్యలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న వేతనం కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చి అంగన్వాడి వర్కర్ల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఎన్నికలు సమీపించే రోజులు దగ్గర పడుతున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వానికి తగదన్నారు అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ,సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ,మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్ గా గుర్తించాలని కనీస వేతనం 26,000 వేల రూపాయలు నిర్ణయించాలని రాజకీయ వేధింపులు మానుకోవాలని ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లను రద్దు చేయాలని తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారుధర్నా అనంతరం వర్కర్లు అంగన్వాడి వర్కర్లు దీక్షాటన చేపట్టి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి, నాయకులు ప్రభావతి ,అరుణ సిఐటియు నాయకులు సుజిని, బుజ్జి తో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రోవర్ కమిషనర్ గా రమేష్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ గా శ్రీకాళహస్తి చెందిన టి.రమేష్ బాబు ఎన్నికయ్యారు. తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తిరుపతి జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి అధికారి వి.శేఖర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో శ్రీకాళహస్తికి చెందిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లు, ఉపాధ్యాయులకు చోటు లభించింది. జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ గా టి.రమేష్ బాబు, ట్రైనింగ్ గైడ్ కమిషనర్ గా సి. సావిత్రి, కమిషనర్ గా పార్వతి, యూత్ కమిటీ చైర్మన్ గా షేక్ అజారుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శిగా విద్యాసాగర్, ట్రైనింగ్ కౌన్సిలర్లు గా సుబ్రమణ్యం, మురళి ఎన్నికయ్యారు. అదేవిధంగా యూత్ కమిటీ సభ్యులుగా ధనుష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓ పక్క పాత్రికేయుడిగా పనిచేస్తూ మరో పక్క భారత్ అండ్ స్కౌట్ గైడ్స్ ద్వారా సామాజిక సేవ చేస్తున్న రమేష్ బాబు జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ గా ఎంపిక కావడంపై పలువురు అభినందనలు తెలియజేశారు.

ఆలయాల హుండీల లెక్కింపు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి లో వెలసిన సత్యదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానములో 22-08-2023వ తేది నుండి 20-12-2023వ తేది వరకు (120 రోజులు) భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు దేవదాయ ధర్మదాయ శాఖ, మదనపల్లి డివిజన్ తనిఖీదారు ఎ.కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో చంద్రగిరి సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, చంద్రగిరి పోలీసులు, చంద్రగిరి రెవిన్యూ శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది సమక్షం లో హుండీ లెక్కించగా రూ.6,60, 391.00.రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఆదాయాన్ని అమ్మవారి ఆలయ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు ఆలయ చైర్మన్ యారాసి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ అధికారి తిమ్మారెడ్డి తెలిపారు. అనంతరం తిరుపతి రూరల్ మండలం చెరోపల్లి గ్రామం లో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో 22-8-2023 నుండి 20-12-2923 వరకు 120 రోజుల వరకు ఆదాయం 1,14,471 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

యువగళం ముగింపు సభలో పులిచెర్ల తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- విజయనగరం జిల్లా పోలేపల్లెలో బుధవారం జరిగిన నారా లోకేష్ యువ గళం ముగింపు సభలో పులిచెర్ల మండల తెలుగు తమ్ముళ్లు ఇనాయ్ తుల్లా, రామ్మూర్తి ,ప్రభాకర్ ,గుర్రప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగింపు సభకు లక్షలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపు సాధ్యమవుతుందని అన్నారు.

అంగన్వాడి సెంటర్స్‌ను అటాచ్ చేయడం వ్యతిరేకం

విశాలాంధ్ర - పలమనేరు : డిసెంబర్ 12వ తేదీ నుంచి అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆయాలు సమ్మెలోకి వెళ్లిన విషయం అందరికీ తెలిసినదే అంగన్వాడీలు గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి వారి సమస్యలు పట్ల ప్రాతినిధ్యం చేస్తున్నారని కానీ ప్రభుత్వం ఆ సమస్యలను తాత్కారం చేయటం ఫలితంగా బుధవారం అనివార్యంగా సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంగన్వాడీలో చదువుతున్న పిల్లలను ప్రాథమిక పాఠశాలలకు అటాచ్ చేసి మా పిల్లలతో పాటు మిడ్ డే మీల్స్ పెట్టాలని చెప్పడాన్ని ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మునాఫ్, రామమూర్తి, దేవరాజులు రెడ్డి,కిరణ్ కుమార్,గోపీనాథ్, మునీర్ అహ్మద్, రమణ, రమేష్ మీరందరూ అధికారులకు వినతిపత్రం అందించారు.

పలమనేరు న్యాయవాదులు నిరసన

విశాలాంధ్ర - పలమనేరు : రాష్ట్ర ప్రభుత్వం 31- 10- 2023 నుండి ఏపీ భూ హక్కుల చట్టం 20 22 (యాక్ట్ 27/ 20 23) అమలు చేస్తూ 1- 11- 20 23 న జీవో నెంబర్ 512 నువిదుదల చేసింది. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని మొత్తం స్థిరాస్తులకు శాశ్వత రిజిస్టరువివాదాల రిజిస్టరు, కొనుగోలు రిజిస్టర్ ను రూపొందించాలనిప్రభుత్వం ఆదేశించింది. ఈ చట్టం వలన ప్రస్తుతం ఉన్న సుమారు 30 రకాల రెవెన్యూ రికార్డులు కనుమరుగు కానున్నాయి. మండల స్థాయిలో ల్యాండ్ టైట్లింగ్అధికారులనునియమించనున్నారు. భూమి హక్కులను రిజిస్టర్ చేసే బాధ్యత ల్యాండ్ టైట్లింగ్అధికారులకు మాత్రమేఉండబోతుంది. భూ హక్కుదారు లేవరు సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా జిల్లా రాష్ట్రస్థాయిలో ట్రిబులెన్స్ ను చివరిగా గౌరవ హైకోర్టును ఆశ్రయించాలనిరాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ యాక్ట్ కారణంగా భూ లావాదేవీలు ఎలక్ట్రానిక్ పద్ధతిలో జరిగేఅవకాశం ఉంది. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి చివరి జాబితాను బహిరంగంగా ప్రకటించిన అనంతరం రెండు సంవత్సరాల లోపుఅభ్యంతరాలు తెలియజేయాలి. లేకపోతే గ్యారెంటీ టైటిల్ క్రిందప్రకటిస్తారు. ఈ చట్టం గౌరవ సుప్రీంకోర్టు తీర్పునకు పూర్తిగా విరుద్ధం ఈ చట్టం అమలు చేయడం వలన అమాయక ప్రజలకు వ్యవసాయ రైతులకు వ్యవసాయేతర భూముల యజమానులకు ఇల్లు యజమానులకు ఇళ్ల ప్లాట్ల యజమానులకు తీవ్రంగా నష్టంజరిగే అవకాశం ఉంది. స్థానికంగా ఉన్న సివిల్ కోర్టుల పరిధిని తొలగించడం వలన భూ హక్కుదారులు జిల్లా రాష్ట్రస్థాయి ట్రిబునల్స్ ను హైకోర్టులను ఆశ్రయించడానికి తీవ్ర వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందన్నారు. చాలా మంది తమ స్థిరాస్తులనుఅన్యాయంగా కోల్పోయేప్రమాదం ఉంది. చిన్న సన్న కారురైతులు తీవ్రంగా నష్టపోతారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 553 కోర్టుల పరిధిని కాదని రాష్ట్రంలో 26 ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదం కావున రాష్ట్ర ప్రభుత్వం సదరు యాక్ట్ జీఓలపై పునర్ పరిశీలించి రద్దు చేయాలని గతంలో లాగానే స్థిరాస్తుల హక్కులపై స్థానిక సివిల్ కోర్టులకు పరిధి ఉండేలా చూడాలని ప్రజల హక్కులను ఆస్తులను ప్రజాస్వామ్యబద్ధంగా కాపాడాలని న్యాయవాదులుకోర్టు ఎదుట నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలోలక్ష్మీపతి,భాస్కర్,పరమశివప్ప,మోహన్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, రాజారెడ్డి, గోపాలకృష్ణయ్య, జాఫర్, షరీఫ్,లోకేష్, లక్ష్మణ్, బర్కత్, గుణశేఖర్, ఇబ్రహీం, రెడ్డప్ప,ఇషాద్ అలీఖాన్,సంధ్యా,గాంధీ,వనజాక్షి,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి:ఎమ్మెల్యే వెలగపల్లి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణాలు జనవరి 15 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రోగులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బుధవారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వరప్రసాద్, ఎమ్మెల్సీ మేరీగ మురళి పాల్గొన్నారు. నూతన భవన నిర్మాణాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. హాస్పిటల్ అభివృద్ధికి కావలసిన వసతులపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం 22 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. జనవరి 15 నాటికి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే ఆక్సిజన్ ప్లాంట్ మరమ్మత్తులో ఉందని రెండు రోజుల్లోగా రిపేరు చేయిస్తామన్నారు. గూడూరు ప్రాథమిక హాస్పిటల్ జిల్లా హాస్పిటల్ గా మార్చాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు కొండారెడ్డి హాస్పిటల్ సూపరింటెండెంట్ షరీనా బేగం, వైద్యులు పాల్గొన్నారు.

ఏపీ భూహక్కు చట్టం రద్దుకు డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ఏపీ భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ చట్టంతో ప్రజల భూములపై లీగల్ పరిజ్ఞానం లేని అధికారులే శాసించే ప్రమాదం ఉందన్నారు.ఏపీ భూహక్కు చట్టం సామాన్య ప్రజల భూములకు రక్షణ ఉండదని, ఈ చట్టం పేదల పాలిట శాపంగా మారుతుందని హెచ్చరించారు. న్యాయ పరిజ్ఞానం లేని అధికారుల నిర్ణయాలతో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. డిసెంబర్ 1 నుంచి తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసనలు చేపట్టారు. తిరుపతి కోర్టు ముందు బుధవారం నిరసనకు దిగిన అడ్వకేట్లు ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ ముందు మానవహారం నిర్వహించారు. గురువారం బైక్ ర్యాలీ చేపట్టి ఆర్టీసీ బస్టాండ్ ముందు మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు వినతి పత్రం ఇవ్వనున్నారు. తిరుపతి కోర్టు ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వెంకటకుమార్ , ఉపాధ్యక్షుడు టి. గోపిచంద్, ప్రధాన కార్యదర్శి ఎం.మురళి, మహిళా ప్రతినిధి వై.కె.మల్లీశ్వరిదేవి, సీనియర్ న్యాయవాదులు కంచి ప్రకాశం, ప్రభాకర్ నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు యోగానంద్, బి.ఉషాకిరణ్, టి.దినకర్, సామంచి శ్రీనివాస్, పలువురు అడ్వకేట్లు నిరసన చేపట్టిన న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గా వేమయ్య

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గా చిల్లకూరు వేమయ్యను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్ ఆశీస్సులతో పదవి లభించిందని వేమయ్య తెలిపారు.

అనారోగ్య బాధితునికి రాజనేని నగదు సాయం

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు గ్రామానికి చెందిన వెందోటి మాధవయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం నెల్లూరు లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉండి, ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడం తో విషయం తెలుసుకున్న రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు అయిన రాజనేని శ్రీనివాసులు నాయుడు, బాధిత కుటుంబసభ్యులకు తమ స్వంత నిధుల నుండి 20 వేలరూపాయలను తమ ప్రతినిధుల ద్వారా బుధవారం అందచేయడం జరిగింది.

బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి ఓ మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు లాక్కెళ్ళిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఏ ఎస్ ఐ వాసు కథనం మేరకు గడ్డం వారి పల్లి పంచాయతీ భత్తలాపురం గ్రామానికి చెందిన రుక్మిణమ్మ గ్రామానికి సమీపంలోని పంట పొలాలలో పనులు చేసుకుంటూ ఉండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వచ్చి బోయకొండకు ఎటు అని అడగడంతో ఆ మహిళ వారికి దారి చూపిస్తున్న క్రమంలో వెంటనే దుండగులు మహిళ మెడలో నుంచి 15 గ్రాముల బంగారం గొలుసు లాక్కుని పరారయ్యారు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెల్లడించారు.

నాయనవారిపాలెంలో వివాదాస్పద స్థలం సర్వే

విశాలాంధ్ర-చౌడేపల్లి : పట్టణంలోని నాయనవారిపాలెంలో వివాదాస్పద స్థలం బుధవారం సర్వే చేశారు పాలెం లోని ప్రాథమిక పాఠశాల కమ్యూనిటీ భవనం గ్రామానికి చెందిన స్కీమ్ బోర్డులు ఉన్నాయి అయితే వాటిలో ఆక్రమించినందుకు ప్రయత్నిస్తున్నారని మహిళలు తాసిల్దార్ మాధవరాజుకు వినతిపత్రం అందించారు తాసిల్దార్ వివాద స్థలాన్ని సర్వే చేయాలని ఆదేశించడంతో ఆయన సర్వే చేసి హద్దులు నిర్వహించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి:జెసి

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు:- మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లాజాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. పులిచెర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి జాయింట్ కలెక్టర్ ను సన్మానించారు. జెసి వెంట జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో రాజశేఖర్ బాబు ఉన్నారు.

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో

జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉదయం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని వాయు కాలుష్యము కారణాలు ఫలితాలు దాని నిర్వహణ అనే అంశంపై జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ సదస్సులో ముఖ్య వక్తలు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగంలోని సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం మురళి ప్రధాన ఉపన్యాసాన్ని విద్యార్థులకు అందించారనికళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో వాయు కాలుష్య ప్రధాన సమస్యగా తయారైందని ఈ సమస్య నుంచి బయటపడటంలో ప్రభుత్వ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాయు కాలుష్యం వలన ఏర్పడుతున్నదుష్పలితాలను వాయు కాలుష్య కారణములను వివరించడంతోపాటు దాని నివారణకు తగినమార్గాలను విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, తో పాటు చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఐ ఐ సి ప్రెసిడెంట్ సూర్య తేజ, డాక్టర్ శరవణన్, హెచ్ ఓ డి లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయంలలో సి.సి.ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర - సోమల : సోమల మండల పరిధిలో గల ప్రతి సచివాలయంలో ను ముందస్తు జాగ్రత్తలో భాగంగా సి.సి.కెమెరాలు ను అమర్చుకోవాలని మండల కార్యాలయంలో కార్యదర్శులు కు ఏర్పాటు చేసిన సమావేశంలో సోమలమండల ఎస్.ఐ.వెంకట నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ప్.పి. ఈశ్వరయ్య వైస్ ఎం.పి.పి.ప్రభాకర్ ,సీనియర్ నేతలు అమస మోహన్ నాగేశ్వరరావు మండల అభివృద్ధి అధికారి.నాగరాజుఈ ఓ పి ఆర్ డి.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంల పనితీరు ను వివరించిన అధికారులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో పెద్ద ఉప్పర పల్లి లో గ్రామస్తులు కు బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటర్లు ఎన్నికల్లో వినియోగించే ఈ.వి.ఎం.ల ను ఎలా వాడాలి ,ఎలాపనిచేస్తుంది అనే విషయల పై మండల తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి గ్రామస్తులకు సమావేశం ఏర్పాటు చేసి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డి.టి.రామ్మూర్తి విఆర్ఓలు ,బిఎల్ఓ లు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

నారాయణ వనంలో దొంగలన్నారు జాగ్రత్త

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :నారాయణ వనంలో మంగళవారం రాత్రి పలు చోట్ల బ్యాటరీలు చోరీ మండల కేంద్రంలోని నారాయణవనం కీళగరం దళితవాళ్ల వద్ద పార్కింగ్ చేసి పెట్టిన ట్రాక్టర్లలో బ్యాటరీలను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు విధంగా పలుచోట్ల నారాయణవనం పెట్రోల్ బంకు వద్ద సమీపం శంకర్ వెల్డింగ్ చేసే వ్యక్తి ఇంటి ముందర పార్కింగ్ చేసిన ఒక ట్రాక్టర్ అతని ఆటోలో బ్యాటరీని దొంగిలించారు అలాగే కీళగరం దళితవాడ సమీపం స్కూలు వద్ద పార్కింగ్ చేసిన మరో 3 ట్రాక్టర్లలో బ్యాటరీలను చోరీ చేయడం పట్ల ట్రాక్టర్ యజమానులు ఆటో వాహనాలు బ్యాటరీ కూడా చోరీ అయింది యజమానులు ఎప్పుడు లేని విధంగా క్రొత్త తరహాలో చోరీలకి పాల్పడి వారిని వెంటనే పోలీస్ శాఖ బృందం దొంగలని పట్టుకోవాలని యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నారు సంబంధిత పోలీస్ శాఖ అధికారులు వెంటనే స్పందించి బ్యాటరీల చోరీకి పాలబడిన వారిని పట్టుకుని బాధితులకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

ఘనంగా జిల్లాస్థాయి కౌశల్-2023 ప్రతిభాన్వేషణ పోటీలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ :పుత్తూరు శ్రీ విద్యాడిగ్రీ కాలేజీ నందు జిల్లాస్థాయి కౌశల్-2023 ప్రతిభాన్వేషణ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా డా.వి.శేఖర్ ఆదేశాలమేరకు జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ ధనంజయులు అధ్వర్యంలో కౌశల్ క్విజ్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలనుండి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ జువాలజీ ప్రొఫెసర్ డా.రాజశేఖర్, పుత్తూరు తిరుమల రాజు నారాయణవనం ప్రభాకర్ రాజు జిల్లా సైన్స్ అధికారి భానుప్రసాద్, జిల్లా అకడమిక్ సైన్స్ కోఆర్డినేటర్ కోదండపాణి, శ్రీ విద్య డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ జి.ఉమా మహేశ్వర్, ప్రిన్సిపాల్ మాణిక్యం తదితరులు పాల్గొని విద్యార్థులకు శాస్త్రీయ వైఖరులు కల్గిఉండాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సహకారం అందించిన కోఆర్డినేటర్స్ కి మెమెంటోలు బహుక రించారు. ముగింపు సమావేశానికి విచ్చేసిన వి . శేఖర్ విజేతలైన విద్యార్థులను అభినందించి, వారికి నగదు బహుమతులు షీల్డ్స్ మరియు సర్టిఫికేట్స్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో మేకల సుబ్రహ్మణ్యం మరియు డైట్ అధ్యా పకులు బి.చెంగల్రాజు ఆపస్ నాయకులు మంజునాథ్,నాగరాజు పాల్గొన్నారు క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుప్పం బాదురు, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేపగుంట, తృతీయ బహుమతి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తడ విద్యార్థులు గెలు పొందారు. పోస్టర్ ప్రెజెంటేషన్ జనరల్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్లగుంట విద్యార్థిని వకుల హాసిని ప్రథమ బహుమతి, ఎల్ ఏ సాగరం విద్యార్థి శామ్యూల్ ద్వితీయ బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపానాయుడు పేట విద్యార్థి ఎం. విద్య తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. కాంట్రిబ్యూషన్ టు సైన్స్ పోస్టర్ విభాగంలో ప్రథమ బహుమతి ఏ పీ ఎస్ ఆర్ డబ్ల్యు.ఎస్ సూళ్లూరుపేట విద్యార్థి జీ కీర్తి ప్రథమ బహుమతిని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్వితీయ బహుమతిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు జి. నికిత తృతీయ బహుమతిని గెలుపొందారు. విజేతలకు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ బహుమతులు మెమెంటోలు సర్టిఫికెట్లు అందించి విజేతలను అభినందించారు.

అభివృద్ధి చేశాం.. నా బిడ్డను ఆదరించండి..

-తనపల్లిలో చెవిరెడ్డి లక్ష్మీ పర్యటన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంత వరకు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపారు. గ్రామంలో ఇంకా చేయాల్సిన పనుల గురించి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచూ చెవిరెడ్డి లక్ష్మీ. తిరుపతి రూరల్ మండలం తనపల్లి పంచాయతీలో బుధవారం జరిగిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథ కాలు, అభివృద్ధి పనుల గురించి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందుతోందన్నారు. వచ్చే ఎన్ని కల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా జనం నుంచి సానుకూలత వ్యక్తమైంది.కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును తలుచుకున్న పలువురు మహిళలు, వయో వృద్ధులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఓటు వేసి తప్పక గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. తండ్రికి తగ్గ తనయుడుగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా జీవితం లోకి వచ్చి నందున అతన్ని అక్కున చేర్చుకుని ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీచర్స్‌తో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నూతనంగా రూపొందించిన ఫీచర్స్ తో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను విప్లవాత్మకమైన సంస్క రణలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని బియ్యపు పవిత్ర రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలోని 17వ వార్డు సచివాలయం నందు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ.. వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన సంస్కరణలను ప్రవేశపెట్టారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మానవతా దక్పథంతో రూ.25 లక్షల వరకు పెంచిందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై పరిమితి లేదని తెలిపారు. పేదోడి కష్టాన్ని అర్థం చేసుకుని నేడు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా చూడాలని ఉద్దేశంతో, నేడు ఆరోగ్యశ్రీ 25 లక్షల వరకు పెంపుదల చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరఫున పవిత్ర రెడ్డి ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.మ ఈ కార్యక్రమంలో పి.వి.ఆర్ గ్రూప్స్ అధినేత జనార్ధన్ పవర్, తిరుపతి జిల్లా వక్ఫ బోర్డ్ చైర్మన్ సిరాజ్ బాషా, ఫరీద్,ఘోర, ఫజల్, గయాజ్, అస్లాం, లాల్ బాషా, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు సహాయం

సూళ్లూరుపేట షార్ లయన్స్ క్లబ్ వారి దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదాయపాలెం మండలం, సంతవేలూరు గ్రామ గిరిజనుల మహిళలలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ అద్వర్యంలో బుధవారం సంతవేలూరు శివాలయ ప్రాంగణంలో దుప్పట్లు పంపిణీ చేశారు, ఇటీవల సంభవించిన తుఫాన్ కారణముగా నష్టపోయిన బాధితులను దృష్టిలో ఉంచుకొని తమవంతు సహాయముగా లయన్స్ క్లబ్ వారు మహిళలకు దుప్పట్లు పంచడం జరిగింది, లయన్ కే మధుసూదన రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయ సహకారాలతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కామిరెడ్డి ఆదిశేషా రెడ్డి, కార్యదర్శి శ్రీ నివాసులు జెట్టి, కోశాధికారి బివీ అప్పారావు, ఇతర లయన్ సభ్యులు, శివాలయం ట్రస్టీ మెంబెర్స్ వై బాబు రెడ్డి వై కృష్ణారెడ్డి వీర రాఘవరెడ్డి వీర రాఘవరెడ్డి ఆద్వర్యం లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ కోరారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన పేదప్రజాలందరు సద్వినియోగం చేసుకోవాలని సంకల్ప లక్ష్యంతోనే "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని శ్రీకాళహస్తి రూరల్ మండలం నందు చల్లపాలెం పంచాయతీ, వైస్సార్ బి. సి. కాలనీ పంచాయతీ, తొట్టంబేడు మండలం నందు పూడి పంచాయతీ మరియు పెన్నలపాడు పంచాయతీలలో బుధవారం విస్తృతంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం అధికారకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశ్యం దేశంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ దేశం మొత్తం మీద ప్రారంభించారని గ్రామ ప్రజలకు వివరించారు. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికి ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారంటీ వ్యాన్ వస్తున్నదని కోలా ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సెక్రెటరీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, సదరు కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్ ఎస్. వి. రమణ, మండల ఇన్‌ఛార్జిలు కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, కునాటి నాగరాజు, పూడి పంచాయతీ మాజీ సర్పంచ్ సత్తమనాయుడు, పేరుబోయిన ధర్మయ్య యాదవ్, ఓబీసీమోర్చా జిల్లా సెక్రెటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ప్రధాన కార్యదర్శిలు మోదుగుల నాగరాజు, కందాటి మునిరాజ, పోలి సత్యనారాయణ, ఈదూరు సురేష్, పగడాల ప్రతాప్, కలపాటి మోహన్, చొక్కాని రవిచంద్ర, టి. చెంగల్రాయులు రెడ్డి, దొరబాబు, బీజేపీ సీనియర్ నేతలు కోట వెంకటేష్, సజ్జ హరీష్, తిరువిధుల రాజా నరసింహన్, పంచాయతీ సెక్రెటరీలు శివ కుమార్, శ్రీనివాసులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు నిరంతర తనిఖీలు

సెబ్ ఏఎస్పీ రాజేందర్ వెల్లడి

విశాలాంధ్ర - గూడూరు : గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని సెబ్ సెబ్ ఏఎస్పీ రాజేందర్ తెలిపారు. చిల్లకూరు మండలం బూదనం జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. గూడూరు పట్టణంలోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గంజాయి సరఫరా చేస్తున్న ముద్దాయిలను అదుపులోకి తీసుకుని సీజ్ చేసిన గంజాయి, వాహనాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సెబ్ ఏఎస్పీ రాజేందర్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో చిల్లకూరు బూదనం జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐదు మంది రెండు వాహనాలలో నర్సీపట్నం నుండి 80 కేజీల గంజాయిని కర్ణాటక రాష్ట్రం చెన్నపట్నం తీసుకు వెళ్తుండగా తనిఖీలలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువ 16 లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు. ముద్దాయిలను కోర్టుకు హాజరు పరుస్తున్నామన్నారు. ఎక్కడ మత్తు పదార్థాలు రవాణా జరగకుండా సెబ్ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు గంజాయి అక్రమ రవాణా గురించి తెలిసిన సమాచారాన్ని సెబ్ అధికారులకు సమాచారం ఇవ్విలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ విజయకుమార్ ఎస్ఐ శేషమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు. దర్శనమిస్తున్న మురికి నీరు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :ఒరిగిన విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు ఏ విద్యుత్ స్తంభం పడి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా వర్షపు మురికి నీరు చేరి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి ఉన్న స్తంభాలు కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావటంతో సమస్య మరింత ప్రమాద కరంగా ఉంది. వరదయ్యపాలెం మండల పరిధిలో ఇంద్రరానగర్ లో ఈ అవంతి కాలనీలో రోడ్డుకి మురికి నీరు దర్శనమై సమస్య మరింత తీవ్రంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒరిగి పోయి పడిపోవటానికి సిద్ధంగా ఉన్నా యి. విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవటంతో తీగలు చేతికి అందేలా వేలాడుతున్నా యని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వరదయ్యపాలెం మండలం ఇంద్రరానగర్ లోని దారుల్లో ఎక్కడ చూసినా ఒరిగి పోయిన విద్యుత్ స్తంభాలు దర్శనమిస్తున్నాయి. వరదయ్యపాలెం మండలంలోని అవంతి కాలనీ మురికి నీరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఇందిరానగర్ విద్యుత్ స్తంభాలు మరియు. ఇలాంటి సంఘటనలు వరదయ్యపాలెం మండలంలో అనేకం చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

శ్రమ శక్తి సంఘ సభ్యులు కు పనులు చూపించాల్సిన బాధ్యత మేటలదే: ఎపిడి పద్మలత

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రమ శక్తి సంఘ సభ్యులకు పనులు కల్పించాల్సిన బాధ్యత ఎఫ్ ఏ, మేట్లదని ఏపీ డి పద్మలత అన్నారు బుధవారం మండలంలోని రాయల చెరువు పంచాయతీ కార్యాలయ ఆవరణలో మేట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేట్లు ప్రతిరోజు రెండుసార్లు హాజరుతో పాటు పనిచేస్తున్న ప్రాంతాల ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు 100 రోజులు పూర్తయిన వారికి వ్యవసాయ పొలాలు లో మామిడి తోటలకు రింగ్ ట్రంచస్ చేసే పనులు ఫీల్డ్ అసిస్టెంట్ దృష్టికి తీసుకువస్తే వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించిన తర్వాత పనులు ప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు అలాగే రైతులు మునగా, జామ, దానిమ్మ, రోజా పూల తోటలో పశుగ్రాసం తో పాటు పలు అనుసంధాన పంటలు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు రైతులు ఫీల్డ్ అసిస్టెంట్ వివరాలు అందించాలని చెప్పారు అలాగే పొలాల చుట్టూ గాదులు తీయించుకునే అవకాశం ఉందన్నారు 2024.. 25 సంవత్సరం కు సంబంధించి గుర్తించిన కొత్త పనులకు తెలియజేశారు అనంతరం పలు సూచనలు సలహాలు ఇచ్చారు కార్యక్రమంలో రాయలచెరువు గ్రామపంచాయతీ ఉపసర్పంచ వెంకట ముని పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ జెఈ మమత, టీఏ రమేష్, ఎఫ్ ఏ డిసోజ శ్రమ శక్తి సంఘం సభ్యులు మేట్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో.. శరవేగంగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు..!

- ఆలయం వద్ద పోలీసులచే పటిష్ట భద్రత - శ్రీవారి భక్తులను ఆకర్షిస్తున్న పుష్పాలంకరణ
- భక్తులకు కనువిందు చేస్తున్న స్వాగతం తోరణాలు
- నిరంతరం పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :సాక్షాత్తు శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి పర్వదినంకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాలు విద్యుత్తు కాంతులతో దేదీప్యమానంగా వెలుగుతోంది. ఆలయంలో ఏర్పాటు చేసిన పుష్పశోభితం విశేషంగా ఆకర్షిస్తోంది. పచ్చని తోరణాలతో సరి కొత్త శోభను సంతరించుకుంది.భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్యన తోపులాట,తొక్కిసలాట లేకుండా పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తిరుమలలో దర్శనానికి వెళ్ళలేని స్థానికులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు వచ్చారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గ్రామ శివార్లలోనే వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు.ఆలయం వద్దకు భారీగా తరలి వచ్చే భక్తులకు క్రమ పద్ధతిలో దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు వైకుంఠ ద్వారం ప్రారంభం ఈనెల 23 వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో శనివారం ఉదయం 4 గంటలకు వైకుంఠ ద్వారంను ప్రారంభిస్తారు.వైకుంఠ ద్వార దర్శనం,నూతన ఆంగ్ల సంవత్సరం వెంట వెంటనే వస్తున్న సందర్భ ంగా ఆలయం వద్దకు తరలివచ్చే భక్తులకు మౌలిక సౌకర్యాలు కల్పిం చేందుకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు.. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫాం ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి తుమ్మలగుంట ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మల గుంట చెరువు వద్ద పార్క్ చేసేలా పోలీసులు స్థలాలను సిద్దం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గ్రామస్తులు, శ్రీవారి భక్తులు పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్క్ చేసి తమకు సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు. ఆలయంతో పాటు గ్రామ శివార్లలో జరిగే అన్ని ఏర్పాట్లును ఎమ్మెల్యే చెవిరెడ్డి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

నిరుద్యోగ యువతకు "వైఎస్సార్ మెగా జాబ్ మేళా" చక్కటి వేదిక

చంద్రగిరిలో విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా: తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన " వైఎస్సార్ మెగా జాబ్ మేళా" చక్కటి వేదికగా నిలిచింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మాస్ సంస్థ, ఏపీఎస్ఎస్ డిసి సౌజన్యంతో చేపట్టిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మేళాకు భారీ స్థాయిలో నిరుద్యోగ యువత తరలివచ్చింది. 4,300 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోగా, అక్కడికక్కడే 1,306 మందికి నియామక పత్రాలు అందజేశారు. మిగతా వాళ్ళకి తర్వాత కాల్ లెటర్స్ పంపించనున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రశంసలు.ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జాబ్ మేళాను సందర్శించారు. ఏర్పాట్ల పట్ల ప్రశంసించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో తిరుపతి రూరల్, చంద్రగిరి, ఆర్సీ పురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారి పాలెం మండలాల నుంచి విచ్చేసిన ఉద్యోగార్థులు జాబ్ మేళాకు హాజర య్యా రు. పక్క నియోజకవర్గాల నుంచి కూడా పలువురు విచ్చేశారు. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. రిజిస్ట్రేషన్ లు సజావుగా నిర్వ హించడం, ఇంటర్వ్యూ లకు విచ్చేసిన యువతకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. అనంతరం ఉద్యోగ నియామక ఉత్తర్వులు స్వయంగా మోహిత్ రెడ్డి వారికి అందజేశారు. జాబ్ మేళా కు విచ్చేసిన సంస్థ ప్రతినిధులను మోహిత్ రెడ్డి మేమెంటోలతో ఘనంగా సత్కరించారు. జాబ్ మేళా కు విచ్చేసిన యువతకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. యువత కూడా చక్కటి ఆతిథ్యాన్ని స్వీకరించారు. సిఎం జగన్ కృషితో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలే కాదు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చంద్రగిరిలో ఇన్ని కంపెనీలు ఒకే చోటకు ఒకేసారి రావడం, 3,500 మందికి అవకాశాలు కల్పించడం అసాధారణమైన అంశంగా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తన నియోజకవర్గంలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పించేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరితపించే వారని వెల్లడించారు. ఈ మేళా విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన

గంగమ్మ జాతర

భక్తులను ఆకట్టుకున్న వేషకాలు - వెయ్యి కళ్లదుత్తలతో మహిళలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం సంస్థానాధీశులు కాలంనాటి నుండి ప్రతి ఏడాది గంగమ్మ జాతరను డిసెంబరులోని కార్తీక మాసంలో ఆనవాయితీ ప్రకారం నిర్వహిస్తారు. జాతర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని బుధవారం వేకువ జామున 3 గంటలకు బంగారమ్మ ఆలయం వద్ద నుండి నగరంలోని నాలుగు రాళ్లవంకు మేళతాళాలు. ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులను తీర్చుకొన్నారు. మహిళలు అమ్మవారివెంట వేలాది సంఖ్య లో వెయ్యి కళ్లల దుత్తలను మోసి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే యువత ఆధ్వర్యంలో బండ వేషం, రాక్షసవేషం, గరగాటం. మహాశక్తి వేషకాలతో పలువురుని ఆకట్టుకున్నారు. .జాతరను తిలకించడానికి మండలంలోనుండే కాకుండా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జనసందోహంతో వీదులు కళకళ లాడింది. నడి వీధిలో కొలువుదీరిన గంగమ్మ, అలాగే బంగారమ్మ వద్ద తమ మొక్కుబడులున్న వక్తులు మొక్కులను సమర్పించు కున్నారు. సాయంత్రం అమ్మవారిని మేళతాళలు బాణాసంచలు పేలుస్తూ నగరం సమీపంలోని కోట చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కె. ప్రసాద్, ఉపాధ్యక్షుడు రంగనాదమొదలి, కార్యదర్శి చంద్రశేఖర్పిళ్ళై గ్రామస్తులు పాల్గొన్నారు. జాతరకు సంబ రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ సీ.ఐ సత్యాబాబు ఆధ్వర్యంలో ఎస్.ఐ లు దస్తగిరి,ప్రసాద్, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. పురవీధులలో ఊరేగుతున్న గంగమ్మ,రాక్షస వేషధారణలో యువకులు ఆకట్టుకున్న మహా శక్తి వేషకాలు ,అలరించిన గరగాటం.

27 నుండి మున్సిపల్ కార్మికుల నిర్వధిక సమ్మె

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం యూనియన్ అధ్యక్షులు తులసేంద్ర అధ్యక్షతన యూనియన్ ఆఫీస్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 27 నుండి జరిగే సార్వత్రిక సమ్మెలో తిరుపతి మున్సిపల్ కార్మికులందరూ పాల్గొనాలని తీర్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పరిష్కారమైనా, స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె కొనసాగించాలని సమావేశం నిర్ణయించారు. దీర్ఘకాలిక సమస్యలైన అవుసోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ స్కూల్ స్వీపర్ల క్రమబద్దీకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కార్మికులకు,డ్రైవర్లకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు 11వ పిఆర్సీ నివేదిక మేరకు 20వేల కనీస వేతనం ఇంటి అద్దె, కరువు భత్యంతో కలిపి ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. మేస్త్రీలుగా పనిచేస్తూ సూపర్వైజర్ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సూపర్వైజర్ వేతనాలు చెల్లించాలన్నారు. రాష్ట్రవ్యాప్త డిమాండ్లతో పాటు తిరుపతిలో గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 90 మంది రిటైర్ అయిన కార్మికుల పిల్లలకు 3 నెలల నుండి 8 నెలల జీతాలు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. కార్మికులకు భద్రతా పరికరాలు యూనిఫాం, సోపులు,చెప్పులు, ఆయిల్ వెంటనే ఇవ్వాలన్నారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కార్మికులకు టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మదన్ మోహన్ ,జనరల్ సెక్రటరీ దొరసామి, కోశాధికారి గురప్ప, కార్మిక నాయకులు వంశీ, ఇందుమతి, తాతారావు ,షణ్ముగం,సుబ్రమణ్యం మరియు యుజిడి కార్మికులు డ్రైవర్లు, స్కూల్ స్వీపర్లు, ఆఫీసు సిబ్బంది, మేస్త్రీ లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

---- కమిషనర్ హరిత ----

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో నిర్మిస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్లానింగ్ అధికారులతో బుధవారం సాయంత్రం కమిషనర్ హరిత ఐఏఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలగించేందుకు నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. అదేవి ధంగా అంతర్గత రోడ్లను వెడల్పు చేయడం జరుగుతున్నదని అన్నారు. రహదారుల నిర్మా ణాల పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని, అయితే నిర్మాణాల్లో మరింత వేగం పెంచాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల కొరకు స్థలాలు ఇచ్చిన యజమానులకు అర్హులైన వారికి వెంటనే టి.డి.ఆర్. అందజేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా నగరంలో ఇకపై ఎక్కడ గాని ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేలా ఉండాలని, ఇప్పటికే రహదారులను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్లానింగ్ అధికారులు పనిచేయాలన్నారు. నగరంలో వస్తున్నటువంటి రహదారుల ఆవశ్యకతను ప్రజలందరికీ వివరించాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకొని మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణల పూర్తికి కృషి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటి ప్లానర్ బాలసుబ్రమణ్యం, సర్వేయర్ కోటేశ్వర రావు, ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలు వెంటనే పరిష్కరించండి

ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లపై దృష్టి పెట్టండి: కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి: స్పందనలో ప్రజల నుండి వచ్చే వినతులను వెంటనే పరిష్కరించాలని, ఈ నెల 26 న ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సావానికి అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. స్పందన లో వచ్చిన సమస్యల పరిష్కారం, ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించింది వెంటనే పరిష్కరిం చాలని అన్నారు. పరిష్కారం కానీ సమస్యలను ఎందుకు కాలేదో వారికి తెలియజేయాలన్నారు. అలాగే సచివాలయంలో వద్ద కూడా ప్రతి సోమవారం సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండాలన్నారు. ఈ నెల 26నా ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్స వానికి అన్ని ఏర్పాట్లు పక్కగా ఉండేలా చూడాలని అన్నారు. ఆయా క్రీడలకు సంబంధించి టీం కు సరిపోయేలా క్రీడాకారులను ఎంపిక చేయాలని అన్నారు. అన్ని క్రీమైదానాలను ఒకటికి రెండు సార్లు పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లను సరిచూసుకోవాలని అన్నారు. అన్ని కూడా ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, సెక్రెటరీ రాధిక, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్. వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, డి . ఈ.లు విజయకుమార్ రెడ్డి, రవీంద్రా రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, రాజు, శ్రావణి, మేనేజర్ చిట్టిబాబు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.